క్లుప్తంగా

30న వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు



విడవలూరు: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో ఈ నెల 30న వైఎస్సార్ ఆసరా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వారు మండల సంఘమిత్ర కార్యాలయంలో వీఓఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ ఆసరా వారోత్సవాలకు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని చెప్పారు. పొదుపు సంఘాల మహిళలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఏపీఎం హరి, సీసీలు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన



పొదలకూరు : మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని నెల్లూరులోని క్యాంపు కార్యాలయంలో పొదలకూరులోని గాయత్రి విద్యామందిర్ విద్యార్థినులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. సౌత్‌జోన్ లెవల్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో రాణించిన విద్యార్థినులు పలుకూరు సరివల్లి, గుడి కళ్యాణి, కోడూరు దాస్మి కుదుముల వర్షితను మంత్రి కాకాణి అభినందించారు.

విద్యుత్ తీగల తొలగింపుపై హర్షం

మనుబోలు: జట్లకొండూరు పంచాయతీ దళితవాడలో ఎన్నో ఏళ్లుగా ఇళ్లపై ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ తీగలను ఎట్టకేలకు తొలగించారు. కాలనీలో ఇళ్లపై విద్యుత్‌లైన్ వెళ్తుండడంతో వర్షాకాలంలో, బలమైన గాలులు వీచే సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. స్థానికులు ఉపసర్పంచ్ ఆవుల తులసీరాం ద్వారా మంత్రి కాకాణి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా స్పందించారు. మంత్రి ఆదేశాలతో విద్యుత్ శాఖ సిబ్బంది ఇళ్లపై నుంచి వెళుతున్న కరెంటు తీగలను తొలగించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కాకాణికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు మంత్రి కాకాణి పర్యటన

పొదలకూరు : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం ఉదయం 10.30 గంటలకు పొదలకూరులో పర్యటించనున్నట్లు ఎంపీడీఓ నగేష్‌కుమారి శుక్రవారం తెలిపారు. తొలుత సచివాలయం బిట్–3, రైతుభరోసా కేంద్రం భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో వైఎస్సార్ ఆసరా వారోత్సవాల్లో పాల్గొని లబ్ధిదారులకు నమూనా చెక్కును అందజేస్తారని తెలిపారు. మండలాధికారులు పాల్గొనాలని కోరారు.

బెస్ట్ నోడల్ ఆఫీసర్‌గా రాజయ్య



మనుబోలు: మనుబోలు పీహెచ్‌సీలో కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రాజయ్యకు బెస్ట్ నోడల్ ఆఫీసర్ అవార్డు లభించింది. జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో రాజయ్యకు డీఎంహెచ్‌ఓ పెంచలయ్య అవార్డు అందజేశారు.గతేడాది అక్టోబర్‌లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేలో భాగంగా వడ్లపూడిలో పర్యటించిన కేంద్ర బృందం రాజయ్య సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసింది. ఈ సందర్భంగా రాజయ్యను పీహెచ్‌సీ వైద్యులు గేయ పూజిత, మోహ్రీన్ సుల్తానా, సిబ్బంది అభినందించారు.

నకిలీ విత్తనాలపై పరిశీలన



మనుబోలు: చెర్లోపల్లిలో నకిలీ విత్తనాలతో ముందుగానే వెన్నుతీసిన వరి పంటను నెల్లూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు, అధికారులు శుక్రవారం పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా సుమారు 200 ఎకరాల్లోని వరి పంట ముందుగానే వెన్ను తీయడంతో బాధిత రైతులు అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నెల్లూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త శ్రీలక్ష్మి, ఏడీఏ నర్సోజీరావు, శివనాయక్ తదితరులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. పైరు ముందుగానే వెన్ను తీయ డం వెనుక కారణాలను అన్వేషిస్తున్నామని తెలిపారు. విత్తనాలు నకిలీవని తేలితే నెల్లూరులోని కావేరి సీడ్స్ దుకాణంపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి వెంట మండల వ్యవసాయాధికారి షేక్ జహీర్, ఏఈఓ కళారాణి, వీఏఏ శిరీష, వీఆర్వో వెంకయ్య ఉన్నారు.

మువ్వన్నెల జెండా రెపరెపలు



వెంకటాచలం: వీఎస్‌యూలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న వీసీఎం జీఎం సుందరవల్లి



ఇందుకూరుపేట: పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో..



బుచ్చిరెడ్డిపాళెం: నగర పంచాయతీ కార్యాలయంలో..



టీపీగూడూరు తహసీల్దార్ కార్యాలయంలో..

పొదలకూరు : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కే వీరవసంతరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నగేష్‌కుమారి జాతీయ జెండాను ఎగురవేశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఆర్ రాంబాబు, ఎస్సై మస్తానయ్య జాతీయ జెండాకు వందనం సమర్పించారు. ఏఎస్‌డబ్ల్యూఓ కార్యాలయంలో డీ నరసింహారెడ్డి, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ శివనాయక్, పొదలకూరు సీహెచ్‌సీ, మహ్మదాపురం పీహెచ్‌సీల్లో డాక్టర్లు ప్రసాద్, నరసింహారావు జెండాను ఎగురవేశారు. పొదలకూరులోని డీఎన్నార్ జెడ్పీ బాల, బాలికల ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంలు జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. పొదలకూరులోని సచివాలయాల్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో సర్పంచ్ చిట్టెమ్మ, ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

ముత్తుకూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. నేలటూరులోని థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులు, పంటపాళెంలోని పామాయిల్ ఫ్యాక్టరీల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదాని కృష్ణపట్నంపోర్టులో సీఈఓ జీజే రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెక్యూరిటీ గార్డుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మణకుమార్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై శివకృష్ణారెడ్డి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయులు గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.

విక్రమ సింహపురి వర్సిటీలో..

వెంకటాచలం: మండలంలోని కాకుటూరు వద్దనున్న విక్రమసింహపురి వర్సిటీలో వైస్‌చాన్సలర్ జీఎం సుందరవల్లి జాతీయ జెండాను ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. వీఎస్‌యూలో వివిధ విభాగాల్లో నిబద్ధతతో పనిచేసిన అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ విభాగం, వలంటీర్లకు జాతీయ, రాష్ట్రస్థాయిలో అవార్డులు దక్కడంపై హర్షం వ్యక్తం చేశారు. వీఎస్‌యూ రిజిస్ట్రార్ పీ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపల్ విజయానంద్‌కుమార్‌బాబు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. వెంకటాచలం, సర్వేపల్లి, కసుమూరు, కనుపూరు, చెముడుగుంట, నిడిగుంటపాళెం, గుడ్లూరువారిపాళెం, పూడిపర్తి, గొలగమూడిలోని బీసీ బాలికల వసతిగృహాల్లో జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. స్వాతంత్ర సమర యోధుల వేషధారణలతో విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పోలీస్‌స్టేషన్, ఐసీడీఎస్ కార్యాలయం, స్వర్ణభారత్ ట్రస్ట్, అక్షర విద్యాలయంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతీనగర్ వద్దనున్న ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో డైరెక్టర్ మాడభూషి సంపత్‌కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర సమరయోధుల పోరాటాలను వివరించారు.

మనుబోలు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రసాద్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శివకృష్ణయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అజయ్‌కుమార్, మనుబోలు పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి వెంకటరమణ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. మడమనూరు హైస్కూల్‌లో గతేడాది పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.వేయి చొప్పున నగదు ప్రోత్సాహకాలను విశ్రాంత ఉపాధ్యాయుడు సర్వాబట్ల వెంకటశేషయ్య అందజేశారు. విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ వజ్రమ్మ, వైస్‌ఎంపీపీ వెంకటరమణారెడ్డి, సర్పంచ్ పద్మమ్మ, ఎంఈఓ శేషాద్రివాసు, ఏఓ రవికుమార్, హెచ్‌ఎం రాధాకృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, అనమాల ప్రభాకర్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, మహేంద్రవర్మ, మణి, గిరి, ఉపాధ్యాయుడు శివశంకర్ పాల్గొన్నారు.

తోటపల్లిగూడూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రత్యూష, తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్‌ఓ రాంప్రసాద్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై జంపాని కుమార్ మువ్వన్నెల జెండాను ఎగురువేశారు. గణతంత్ర వేడుకల విశిష్టతను వివరించారు. పంచాయతీ కార్యాలయాల్లో స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు గణతంత్ర వేడుకలను నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. జెడ్పీటీసీ ఎంబేటి శేషమ్మ, డీటీ శివయ్య, ఎంపీటీసీ సభ్యులు రాయపు శీనయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎంబేటి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం రూరల్: నగర పంచాయతీ కార్యాలయంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ జాతీయ జెండాను ఎగువేశారు. గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. రాజ్యాంగ స్ఫూర్తిని, ఆశయాలను ప్రతిఒక్కరూ కాపాడాలన్నారు. కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. మండల తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్‌లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం సీహెచ్‌సీలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి జెండాను ఎగురవేశారు. సీహెచ్‌సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

విడవలూరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విడవలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రమేష్ జాతీయ జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ విశిష్టతను వివరించారు. పూర్వ విద్యార్థి వల్లకవి పద్మశ్రీనివాసరావు పదో తరగతి, ఏడో తరగతిలో ప్రతిభకనబర్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. జెడ్పీటీసీ తుమ్మల లక్ష్మయ్య, ఎంపీపీ భవానమ్మ, వైఎస్సార్‌సీపీ మండల గౌరవాధ్యక్షుడు కాటంరెడ్డి నవీన్‌రెడ్డి, మన సేవా సంస్థ వ్యవస్థాపకుడు దేవళ్ల శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర సమర యోధులను స్మరించుకుందాం

కొడవలూరు: స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీడీఓ పీ సుబ్రహ్మణ్యం అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఎంపీపీ జీ జ్యోతి, ఎంఈఓ జీ వసంతకుమారి, సూపరింటెండెంట్ సురేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు. మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ జీ మల్లికార్జున జాతీయ జెండాను ఎగుర వేసి గణతంత్ర దినోత్సవ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఆర్‌ఐ సునీల్, వీఆర్వో ఏడుకొండలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. కొడవలూరు పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై కబీర్‌బాషా జాతీయ జెండాను ఎగురవేశారు. ఏఎస్సై గంధం ప్రసాద్, రైటర్ పీ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఏపీఎంఎస్ రుక్మిణి జాతీయ జెండాను ఎగుర వేశారు. సీసీలు ఉదయ్‌కుమార్, శ్రీదేవి, శోభ, సుకన్య, మమత పాల్గొన్నారు.

కోవూరు: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కోవూరులోని సెషన్స్ కోర్టులో అసిస్టెంట్ సెషన్స్ జడ్జి పీ చైతన్య త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. న్యాయవాదులు వంశీధర్‌రెడ్డి, స్టాలిన్‌బాబు, గాదిరాజు భాస్కర్‌రావు, మధుసూదన్‌రావు, కే వెంకురెడ్డి, జే శేషమ్మ, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, శ్యామాచార్యులు, చెన్నయ్య, రవిరాజ, ఎంవీ రమణయ్య, సునీల్‌కుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

➧ మండల తహసీల్దార్ కార్యాలయంలో డీటీ ఇలియాజ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీహరి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయంలో డీఈ లీలాప్రకాష్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ సుజాత, కోవూరు ఎస్‌ఈబీ కార్యాలయంలో సీఐ మధుసూదన్‌రెడ్డి, సంఘమిత్ర కార్యాలయంలో సీసీ వెంకటస్వామి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓలు రహీం, వైచెంచులక్ష్మమ్మ మువ్వెన్నల జెండాను ఎగురవేశారు.

➧ కోవూరు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ టీవీ శ్రీనివాసరావు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు అలరించాయి. అనంతరం సీఐ గణతంత్ర వేడుకల విశిష్టతను వివరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైయినీ డీఎస్పీ హేమలత, కోవూరు ఎస్సై రంగనాథ్‌గౌడ్, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసులు పాల్గొన్నారు.

➧ స్థానిక కొత్తూరులోని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం కృత్రిమ గర్భధారణ, పెయ్యదూడల ఉత్పత్తి పథకంలో చొరవ చూపిన పశుసంవర్ధక శాఖ వైద్యులు, ఇతర సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సోమయ్య, డాక్టర్ వసంతరాయలు, తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేట: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో సుబ్బయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నాగేంద్ర జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర సమరయోధులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీటీ బషీర్, ఆర్‌ఐ జీవన్, వీఆర్వోలు పాల్గొన్నారు. పల్లిపాడులోని పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలోని గాంధీజీ, స్థల దాత పొనక కనకమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పొదలకూరులోని తహసీల్దార్ కార్యాలయంలో..



పొదలకూరు: సీహెచ్‌సీలో...



ముత్తుకూరు: కృష్ణపట్నం పోర్టులో ..



వెంకటాచలం: ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రంలో..



వెంకటాచలం: ఐసీడీఎస్ కార్యాలయంలో..



విడవలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో..



మనుబోలు మండల పరిషత్ కార్యాలయంలో..



మనుబోలు పోలీస్ స్టేషన్‌లో ..



మనుబోలు: మడమనూరు జెడ్పీ హైస్కూల్లో ..



కొడవలూరు: వైకేపీ కార్యాలయంలో..



కొడవలూరు: తహసీల్దార్ కార్యాలయంలో..



కోవూరు: జిల్లా పశుగణాభివృద్ధి సంస్థలో..



కోవూరు తహసీల్దార్ కార్యాలయంలో..



కోవూరు సర్కిల్ కార్యాలయంలో..

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన

• రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి

వెంకటాచలం: భారత రాజ్యాంగ స్ఫూర్తితో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి కాకాణి పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి అసైన్‌మెంట్ పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అనంతరం రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ అంబేడ్కర్ నేతృత్వంలో లిఖించబడిన రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా సీఎం వైఎస్ జగన్ నిలిచిపోయారని కొనియాడారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలు పరిష్కరించి రైతులకు హక్కులు కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు మాత్రమే దక్కిందని కొనియాడారు. చుక్కల భూముల సమస్యను పరిష్కరించడంతో రైతులు జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామని చెబుతున్నారన్నారు.

సర్వేపల్లిలో 8,400 ఎకరాలకు పట్టాల పంపిణీ

సర్వేపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు రైతులు సాగు చేసుకుంటున్న 8,400 ఎకరాల భూములకు పట్టాలు పంపిణీ చేశామని, మరో 1600 ఎకరాలకు పట్టాల పంపిణీకి చర్యలు చేపడుతున్నామని మంత్రి కాకాణి వివరించారు. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదలు సాగు చేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించిన దాఖలాల్లేవని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక పేదలు సాగు చేసుకునే భూములకు హక్కులు కల్పిస్తూ పండగ వాతావరణంలో పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. టీడీపీ హయాంలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందిన సోమిరెడ్డి, జగనన్న పాలనలో రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతుంటే ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన పేదల సమస్యల పరిష్కరించడాన్ని అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ఎంపీపీ మందా కవిత, వైస్‌ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, జెడ్పీటీసీ పాట్లూరు సుబ్రహ్మణ్యం, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకటశేషయ్య, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు కొణిదెన మోహన్‌నాయుడు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోడూరు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు వేమారెడ్డి రఘునందన్‌రెడ్డి, నాయకులు కొణిదెన విజయభాస్కర్‌నాయుడు, మందల పెంచలయ్య, చీకుర్తి నరసయ్య, నాటకం శ్రీనివాసులు, షాజహాన్ పాల్గొన్నారు.



వెంకటాచలంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి కాకాణి

కిడ్నీ వ్యాధిగ్రస్త బాలుడికి ఆర్థిక సాయం



విడవలూరు: మండలంలోని పార్లపల్లి బీసీ కాలనీకి చెందిన జే లోహిత్‌కు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.25 వేలు నగదును శుక్రవారం అందజేశారు. ఐదేళ్ల బాలుడు లోహిత్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. గత నెలలో స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దృష్టికి బాలుడి తల్లితండ్రులైన మల్లికార్జున సువర్ణలు తమ కుమారుడి పరిస్థితిని తీసుకెళ్లగా స్పందించారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు తిక్కవరపు జనార్దన్‌రెడ్డి ద్వారా నగదు అందజేశారు. దీంతో ఎమ్మెల్యేకు చిన్నారి తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మడపర్తి చిన్నయ్య, పర్సిగాని మాధవయ్య, బడుగు అభిలాష్, బడుగు అనిల్, రావుల సుధాకర్ పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పట్టం

విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి పురస్కారాలు లభించాయి. నెల్లూరులోని పోలీసు పోలీసు కవాతు మైదానంలో శుక్రవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ఎం హరినారాయణన్ ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె.తిరుమలేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పాల్గొన్నారు. – సాక్షి, నెట్‌వర్క్



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న పొదలకూరు డీటీ గణేష్‌బాబు



రంగనాథ్,ఎస్సై, కోవూరు



శ్రీహరి, ఎంపీడీఓ, కోవూరు



దొరసానమ్మ, దామరమడుగు